





**Plantation by NSS volunteers**

epaper.eenadu.net

## డిగ్రీ కళాశాలలో హరితహారం

**మల్లెపల్లి(మంథని గ్రామీణం):** మల్లెపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ సేవా పథకం కింద విద్యార్థులు మొక్కలు నాటారు. ప్రిన్సిపల్ తాహెర్ హుస్సేన్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో వంద మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి కృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హరితహారం

మంథని, జూలై 29: మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ప్రిన్సిపాల్ తహెర్ హుస్సేన్ విద్యార్థులకు సూచించారు. వాలెంటర్లు వందకు పైగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో శారద, భరత్, కృష్ణ, పర్శయ్య, రాజేందర్, అమర్‌నాథ్, ముకుందం, రామకృష్ణ, సురేష్, రాజులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి

**మంథని, జూలై 29(ప్రభన్యూస్):** ప ర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి తోడ్పాటునందించాలని, ఇందు కోసం మూడు మొక్కలు నాటి సంరక్షించుకోవాలని ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపా ల్ తాహెర్‌హుస్సేన్ అన్నారు. మంథని ప్రభుత్వ డిగ్రికళాశాల ఆవరణలో హరి తహరంలో బాగంగా జాతీయసేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో మొక్క లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మనం నాటే ప్రతి మొక్క పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి ఆవరణ, ఇతర ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు.కళాశాల సిబ్బంది శారద, భరత్, కృష్ణ, పర్శయ్య, రాజేందర్, అమర్‌నాథ్, ముకుందం, రామకృష్ణ, సురేష్, రాజులతోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# GOVERNMENT DEGREE COLLEGE, MANTHANI
## PEDDAPALLI-Dist




**Awareness Program on**
**Child/Women Welfare / Cyber Security/She Team /Prohibition Drugs by TASK Force of Ramagundam Commissionerate**






**సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి.**

ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీలో వస్తున్న విప్లవాత్మక మార్పుల వల్ల అనేక సైబర్ నేరాలు మానవ అక్రమ రవాణాకు జరుగుతున్నాయని వాటిపట్ల విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం సైబర్ విభాగం ఎస్సై విక్టర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంత్రుల్లో నిర్వహించిన సైబర్ నేరాల నియంత్రణ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

05:51 pm,19th Oct 2022

**PRESS CLIP**



అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

**మంథని, డిసెంబర్ 1 (ప్రభన్యూస్):** మంథనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్, జువాలజీ విభాగాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ తాహెర్ హుస్సేన్ విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి సమాజంలోని వ్యక్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అకడమిక్ కో ఆర్డినేటర్ కె.కృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అనేది మందు లేనిదని, దీనికి నివారణ ఒక్కటే మార్గమని తెలియజేశారు. జంతు శాస్త్రఅధ్యాపకులు సుదర్శన్ మాట్లాడుతూ ఎయిడ్స్ ఎలా సోకుతుందో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి రాకుండా ఉండాలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పర్శయ్య, అమర్నాథ్, సతీష్, ముకుందం, సుదర్శన్, రజిత, మానస, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థి




# మంథని డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ నివారణ అవగాహన సదస్సు

**మంథని ప్రతినిధి, ప్రజాక్రాంతి, డిసెంబర్ 1 :** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్, జువాలజీ విభాగాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ యండి.తాహెర్ హుస్సేన్ అధ్యక్షత వహించి విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి సమాజంలోని



వ్యక్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు.అకడమిక్ కో ఆర్డినేటర్ కె.కృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఏ. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిఅనేది మందు లేనిదని దీనికినివారణ ఒక్కటే మార్గమని తెలియజేశారు. జంతు శాస్త్రంఅధ్యాపకులు సుదర్శన్ మాట్లాడుతూ ఎయిడ్స్ ఎలా సోకుతుందో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి రాకుండా ఉండాలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పర్శయ్య,అమర్నాథ్,సతీష్, ముకుందాం, సుదర్శన్,రజిత, మానస,బోధనేతర సిబ్బందిమరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు



